# యజ్ఞోపవీత ధారణ విధి



కూర్పు

**టేకూరు దామోదరం**

యజ్ఞోపవీత ధారణ విధి

జూన్ 2019

ప్రతులకు

**టేకూరు దామోదరం**

విశ్రాంత ముఖ్య  ప్రలేఖన మరియు సమాచార అధికారి

ఫ్లాట్ నేం. 302, హనుమాన్ రెసిడెన్సీ, ఆనందనగర్,

మలకపేట, హైదరాబద్ -500036, తెలంగాణ.

E-mail: tekuru.damodaram@gmail.com

శ్రీ గణేశాయనమ: శ్రీ సరస్వత్యైనమ: శ్రీ గురుభ్యోన్నమ:

పరమ పవిత్రమైన యజ్ఞోపవీతాన్ని సకల యజ్ఞాచరణములలో ద్విజులు ఉపయోగిస్తుంటారు. వటులకు ఉపనయన సంస్కారంలో యజ్ఞోపవీత ధారణ చేస్తారు. యజ్ఞోపవీత ధారణ బలాన్ని తేజస్సు ప్రసాదిస్తుందని శాస్త్ర వచనము. దీనినే బ్రహ్మ సూత్రం, యజ్ఞ సూత్రం, వ్రత బంధం అని కూడా అంటారు. మామూలు వాడుక భాషలో జంధ్యం, జెందెం లేక దంధ్యం అని కూడా పలుకుతున్నారు. యజ్ఞోపవీతాన్ని వివిధ సందర్భాలలో మార్చుకో వలసి వస్తుంది. జాతాశౌచానంతరం అనగా 11 రోజులు పురుడు తీరిన తరువాత మరియు మృతాశౌచానంతరం అనగా మైల తీరిన తరువాత జంధ్యాన్ని మార్చుకోవాలి. కొన్ని పర్వ దినాలలో ముఖ్యంగా శ్రావణ పౌర్ణమి (జంధ్యాల పూర్ణిమ) నాడు మరియు మకర సంక్రమణము రోజున తప్పని సరిగా నూతన జ్యంధ్యం ధరించాలి. యజ్ఞోపవీతం విఛ్చిన్నమైన లేక జీర్ణమైనప్పుడు, గ్రహణానంతరం స్నానమాచరించి అందరూ విధిగా యజ్ఞోపవీతాన్ని మార్చుకోవాలి. వీలైనంతవరకు శ్రేష్ఠ మైన ప్రత్తితో శాస్త్ర పద్ధతిగా చేతితో వడికిన నూతన యజ్ఞోపవీతాన్ని ధారణ చేయడం చాలా మంచిది. అవసరమైన సంధర్భాలలో ఏ రోజైనా యజ్ఞోపవీతాన్ని మార్చుకోవచ్చు. నూతన యజ్ఞోపవీత ధారణానంతరం జీర్ణ

యజ్ఞోపవీతాన్ని శిరస్సు పై భాగము నుండి మాత్రమే విసర్జించుట ఉత్తమమైనదిగా చాలా మంది వైదిక వేద విజ్ఞుల సూచన. విసర్జింపబడిన జ్యంధ్యాన్ని ఎవరు తొక్కని ప్రదేశంలో వదిలిపేయవలెను.

నూతన యజ్ఞోపవీత ధారణకు కావలిసిన పూజా ద్రవ్యాలు: పసుపు, కుంకుమ, అక్షతలు, గంధం, పుష్పాలు, దీపాలు, దీపపు నూనె లేక నెయ్యి, అగరుబత్తి, కర్పూరం, తమలపాకులు, వక్కలు, పంచ పాత్ర, ఉద్ధరిణ, అరివాణం, నైవేద్యానికి గుడం (బెల్లం) లేదా అరటి పండ్లు, జంధ్యాలు , పళ్ళెం. చెంబులో నీళ్ళు, కూర్చోవడానికి ఆసనము.

# యజ్ఞోపవీత ధారణ విధి

## శరీర శుద్ధి

ఇతి శిరసి మార్జనం కృత్వా (క్రింది మంత్రముతో తల పై కొంచెము నీళ్ళు చల్లుకొనుము)

అపవిత్రః పవిత్రో వా సర్వావస్థాంగతోఽపివా
యః స్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యంతర శ్శుచిః ॥
పుండరీకాక్ష !పుండరీకాక్ష !పుండరీకాక్షాయ నమః

## ప్రార్థనా శ్లోకాలు

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్సర్వ విఘ్నోపశాంతయే ॥
వక్రతుండ మహాకాయ కోటి సూర్య సమప్రభ
నిర్విఘ్నం కురుమేదేవ సర్వకార్యేషు సర్వదా ॥
జ్ఞానానందమయం దేవం నిర్మల స్పటికాకృతిం
ఆధారం సర్వ విద్యానాం హయగ్రీవముపాస్మహే॥

గురుబ్రహ్మ గురుర్విష్ణు: గురుర్దేవో మహేశ్వర:

గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమ: ll

ధ్యాన మూలం గురోర్మూర్తిః పూజా మూలం గురోః పదం

మంత్ర మూలం గురోర్వాక్యం మోక్షమూలం గురోః కృపాll

శృతి స్మృతి పురాణానాం ఆలయం కరుణాలయం

నమామి భగవత్పాదం శంకరం లోక శంకరమ్ ll

గురవే సర్వ లోకానాం భిషజే భవరోగిణాం

నిధయే సర్వ విద్యానాం దక్షిణామూర్తయే నమః ll

పూజ్యాయ రాఘవేంద్రాయ సత్యధర్మ రతాయచ

భజతాం కల్పవృక్షాయ నమతాం కామధేనవే ll

**ఆచమనం**

ఓం ఆచమ్య

ఓం కేశవాయ స్వాహ్

ఓం నారాయణాయ స్వాహ్

ఓం మాధవాయ స్వాహ్ (ఇతి త్రిరాచమ్య)

ఓం గోవిందాయ నమః (ఎడమ అరచేతిని కుడి అరచేతితో మార్జనము)

ఓం విష్ణవే నమః (కుడి అరచేతిని  ఎడమ అరచేతితో మార్జనము)

ఓం మధుసూదనాయ నమః (బొటనవేలితో పై పెదవిని నీటితో కుడి నుండి ఎడమకు తుడువ వలెను)

ఓం త్రివిక్రమాయ నమః (బొటనవేలితో క్రింది పెదవిని నీటితో కుడి నుండి ఎడమకు తుడువ వలెను)

ఓం వామనాయ నమః (శిరస్సు మీద జల ప్రోక్షణ)

ఓం శ్రీధరాయ నమః (శిరస్సు మీద జల ప్రోక్షణ)

ఓం హృషీకేశాయ నమః (ఎడమ అరచేతి పై జల ప్రోక్షణ)

ఓం పద్మనాభాయ నమః (రెండు పాదముల పై జల ప్రోక్షణ)

ఓం దామోదరాయ నమః (శిరస్సు మీద  జల ప్రోక్షణ)

ఓం సంకర్షణాయ నమః (అన్ని ఇదు ప్రేళ్ళు ముడిచి ఆ ప్రేళ్ళ మొదళ్ళ తో గడ్డమును తాక వలెను)

ఓం వాసుదేవాయ నమః (ఎడమ ముక్కును తాక వలెను)

ఓం ప్రద్యుమ్నాయ నమః (కుడి ముక్కును తాక వలెను)

ఓం అనిరుద్ధాయ నమః (ఎడమ కన్నును తాక వలెను)

ఓం పురుషోత్తమాయ నమః (కుడి కన్నును తాక వలెను)

ఓం అధోక్షజాయ నమః  (ఎడమ చెవిని తాక వలెను)

ఓం నారసింహాయ నమః (కుడి చెవిని తాక వలెను)

ఓం అచ్యుతాయ నమః (నాభిని తాక వలెను)

ఓం జనార్ధనాయ నమః (హస్తాగ్రముచే హృదయమును తాక వలెను)

ఓం ఉపేంద్రాయ నమః (చేతి ప్రేళ్ళను తలను తాక వలెను)

ఓం హరయే నమః (ఎడమ భుజమును తాక వలెను)

ఓం శ్రీకృష్ణాయ నమః (కుడి భుజమును తాక వలెను)

## భూతోచ్చాటన

ఉత్తిష్ఠంతు । భూత పిశాచాః । యే తే భూమిభారకాః । యే తేషామవిరోధేన । బ్రహ్మకర్మ సమారభే । ఓం భూర్భువస్సువః ॥

**(మంత్రముతో అక్షతలు కొద్దిగా ఎడమ వైపు వెనకకు వేసుకోండి)**

## ప్రాణాయామః

ప్రణవస్య పర బ్రహ్మఋషి: పరమాత్మా దేవతా దైవీ గాయత్రి చ్ఛంద: ప్రాణాయామే వినియోగ:

ఓం భూః । ఓం భువః । ఓం సువః । ఓం మహః । ఓం జనః । ఓం తపః ।

ఓం భూర్భువస్సువ: తత్స వితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్ ॥

ఓమాపో జ్యోతీ రసోఽమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్

## సంకల్పం

శ్రీ గోవింద - గోవింద - శుభే శోభనే ముహూర్తే - శ్రీ మహావిష్ణో రాజ్ఞయా ప్రవర్తమానస్య - ఆద్యబ్రహ్మణః ద్వితియ పరార్ధే - శ్వేత వరాహకల్పే వైవస్వత మన్వంతరే - కలియుగే ప్రథమపాదే - జంబూద్వీపే భరతవర్షే- భరతఖండే మేరోః దక్షిణ దిగ్భాగే శ్రీశైలస్య వాయువ్య ప్రదేశే కృష్ణా గోదావర్యోః మధ్యదేశే శోభన గృహే (స్వగృహే/వసతి గృహే) అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన శ్రీ ....నామ సంవత్సరే ఉత్తరాయణే/ దక్షిణాయణే .........ఋతే ............మాసే ........పక్షే ..........తిధౌ..........వాసరే శుభ నక్షత్రే, శుభ యోగే, శుభ కరుణే, ఏవం గుణవిశేషణ విశిష్టాయాం, శుభ తిథౌ శ్రీమాన్ ..............గోత్రా అహం ...........నామ ధేయస్య మమ ధర్మ పత్నీసమేతస్య మమ శ్రౌత స్మార్త విధివిహిత, నిత్యకర్మ సదాచార అనుష్టాన యోగ్యతాసిద్ధ్యర్థం

(జాతాశౌచ,మృతాశౌచ జనిత దోష ప్రాయశ్చిత్తార్థం) బ్రహ్మతేజోభివృద్ధ్యర్థం, మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం,నూతన యజ్ఞోపవీత ధారణం కరిష్యే.

## కలశారాధన

(కలశమునకు గంధం, కుంకుమ బొట్లు పెట్టి, కలశంలో ఒక పువ్వు, కొద్దిగా అక్షంతలు, ఒక తమలపాకు  వేసి, కుడి చేతితో కలశంపై మూసి పెట్టి, ఈ క్రింది మంత్రాలను చెప్పవలెను).

కలశస్యముఖే విష్ణుః కంఠేరుద్ర స్సమాశ్రితః మూలే తత్ర స్థితోబ్రహ్మ మధ్యే మాతృగణా స్మృతాః కుక్షౌ తు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా ఋగ్వేదో అథ యజుర్వేద స్సామవేదోహ్యాథర్వణః అంగైశ్చ
సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః
గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతి నర్మదే సింధు కావేరి జలేస్మిన్ సన్నిధింకురు.

(చెంబులోని తమలపాకుతో కలశములో శ్రీ అని వ్రాయండి)

శ్రీ గోవింద శ్రీ గోవింద గోవింద

(శిరస్సు పైన పూజా ద్రవ్యముల పైన నీరు చల్లవలెను)

ఆత్మానం సంప్రోక్ష్య, పూజ ద్రవ్యాణి సంప్రోక్ష్య.

## యజ్ఞోపవీత సంస్కారం

(యజ్ఞో పవీతములను పసుపు కుంకుమలతో బ్రహ్మ ముడులతో కలిపి ఐదు చోట్ల అలంకరించి వెండీ/రాగి పళ్లెములో పెట్టి గాయత్రీ మంత్ర పఠనముతో శుద్ధ జలముతో ప్రోక్షించ వలెను)

## గాయత్రీ మంత్రం

ఓం భూర్భువస్సువ: **తత్స** వితుర్వరేణ్యం భర్గోదేవస్య

ధీమహి ధియోయోన: ప్రచోదయాత్ ||

## మార్జనం

ఉపవీత శుధ్యర్థమ్ ఉపవీత ప్రోక్షణం కరిష్యే

ఓం ఆపోహిష్ఠా మయోభువ: తాన ఊర్జే దధాతన ।

మహేరణాయ ఛక్షసే । యో వశ్శివతమో రస: ।తస్యభా

జయతే హన: । శతీరివ మాతర: ।తస్మా అరజ్గ  మామవ: ।

యస్య క్షయాయ జిన్వథ । ఆపో జనయథా చన: ।

**ప్రాణ ప్రతిష్ఠ**

ఓం అసునీతే పునరస్మాసు చక్షు :పున :

ప్రాణమిహనోదేహి భోగమ్

జ్యోక్ పశ్యేమ సూర్యముచ్చరంత

మనుమతే మృళయా న :స్వస్తి :। ।

ఇతి ప్రాణప్రతిష్టాపనం కృత్వా

ఓం నమో నారాయణాయ । ఓం నమశ్శివాయ ।

**నవతంతు దేవతాహ్వానం**

ఓంకారో'గ్నిశ్చ నాగశ్చ సోమ :పితృప్రజాపతీ

వాయు: సూర్యో విశ్వేదేవా ఇత్యేతాస్తంతుదేవతా:

ఓం తంతుదేవతానావాహయామి

ఓంకారం ప్రథమతంతౌ ఆవాహయామి

అగ్నిం ద్వితీయతంతౌ ఆవాహయామి

నాగాన్ తృతీయతంతౌ ఆవాహయామి
సోమం చతుర్థతంతౌ ఆవాహయామి
పిత్యాన్ పంచమతంతౌ ఆవాహయామి
ప్రజాపతిమ్ షష్టతంతౌ ఆవాహయామి
వాయుం సప్తమతంతౌ ఆవాహయామి
సూర్యమ్ అష్టమతంతౌ ఆవాహయామి
విశ్వేదేవాన్ నవమతంతౌ ఆవాహయామి
ఋగ్వేదం ప్రథమదోరకే ఆవాహయామి
యజుర్వేదం ద్వితీయదోరకే ఆవాహయామి
సామవేదం తృతీయదోరకే ఆవాహయామి
ఓం బ్రహ్మ దేవానామితి బ్రహ్మణేనమ:
ప్రథమ గ్రంథౌ బ్రహ్మాణ మావాహయామి
ఓం విష్ణురితి విష్ణవేనమ: ద్వితీయ గ్రంథౌ
విష్ణు మావాహయామి
ఓం కద్రుద్రాయమితి రుద్రాయనమ:
తృతీయ గ్రంథౌ రుద్రమావాహయామి

## యజ్ఞోపవీత షోడశోపచార పూజ

(ప్రణవాద్యావాహిత దేవత /ఓంకారాది నవ తంతు దేవత)

ఓం ప్రణవాద్యావాహిత (ఓంకారాది నవ తంతు)

దేవతాభ్యోన్నమ: ఆవాహయామి

ఓం ప్రణవాద్యావాహిత దేవతాభ్యోన్నమ: పాద్యం

సమర్పయామి

ఓం ప్రణవాద్యావాహిత దేవతాభ్యోన్నమ: అర్ఘ్యం

సమర్పయామి

ఓం ప్రణవాద్యావాహిత దేవతాభ్యోన్నమ: ఆచమనీయం

సమర్పయామి

ఓం ప్రణవాద్యావాహిత దేవతాభ్యోన్నమ: స్నానం

సమర్పయామి

ఓం ప్రణవాద్యావాహిత దేవతాభ్యోన్నమ: వస్త్రయుగ్మం

సమర్పయామి

ఓం ప్రణవాద్యావాహిత దేవతాభ్యోన్నమ: యజ్ఞోపవీతం

సమర్పయామి

ఓం ప్రణవాద్యావాహిత  దేవతాభ్యోన్నమ: గంధం
సమర్పయామి
ఓం ప్రణవాద్యావాహిత  దేవతాభ్యోన్నమ: పుష్పాణి
సమర్పయామి
ఓం ప్రణవాద్యావాహిత దేవతాభ్యోన్నమ:
ధూపమాఘ్రాపయామి
ఓం ప్రణవాద్యావాహిత  దేవతాభ్యోన్నమ: దీపం
దర్శయామి
ఓం ప్రణవాద్యావాహిత  దేవతాభ్యోన్నమ: నైవేద్యం
**సమర్పయామి**
(చేతిలోని పుష్పముతో శుద్ధ జలమును తీసికొని క్రింది
మంత్రము మూడు సార్లు చెప్పుచూ నైవేద్య పదార్థములపై
ప్రోక్షణ చేయాలి)
ఓం భూర్భువస్సువ: తత్స వితుర్వ రేణ్యం భర్గోదేవస్య
ధీమహి ధియోయోన: ప్రచోదయాత్॥

క్రింది మంత్రము చెప్పుచూ నైవేద్యం చుట్టూ నీటిని ధారగా వదలవలయును

ఓం సత్యం త్వర్తేన పరిషంచామి (సూర్యాస్తమయం తరువాత "ఓం ఋతం త్వా సత్యేన పరిషంచామి" అని చెప్పవలెను)

ఓం అమృతమస్తు. అమృతోపస్తరణమసి. శ్రీ నమో నారాయణాయ నమః పూర్వాపోశనం సమర్పయామి (ఉద్ధరిణ తో ఉదకమును నవతంతు దేవత కు చూపించి తీర్థ పాత్రలో విడువవలెను)

ఇదం గుడం.... నైవేద్యం నివేదయామి

పుష్ప హస్తములతో (ఐదు సార్లు) నైవేద్య పదార్థములను దేవుడికి చూపిస్తూ క్రింది మంత్రాలను చెప్పండి

1. ఓం ప్రాణాయస్వాహా
2. ఓం అపానాయస్వాహా
3. ఓం వ్యానాయస్వాహా
4. ఓం ఉదానాయస్వాహా

5. ఓం సమానాయస్వాహా
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి (ఉద్ధరిణ తో శుద్ధ జలము తీర్థ పాత్రలో విడువండి)
ఓం అమృతాపిధానమసి ఉత్తరాపోశనం సమర్పయామి (ఉద్ధరిణ తో శుద్ధ జలము తీర్థ పాత్రలో విడువండి)
హస్తౌ ప్రక్షాళయామి (ఉద్ధరిణ తో శుద్ధ జలము తీర్థ పాత్రలో విడువండి)
పాదౌ ప్రక్షాళయామి (ఉద్ధరిణ తో శుద్ధ జలము తీర్థ పాత్రలో విడువండి)
శుద్ధ ఆచమనీయం సమర్పయామి(ఉద్ధరిణ తో శుద్ధ జలము తీర్థ పాత్రలో విడువండి)
ఓం ప్రణవాద్యావాహిత దేవతాభ్యోన్నమ: తాంబూలం సమర్పయామి
ఓం ప్రణవాద్యావాహిత దేవతాభ్యోన్నమ: కర్పూర నీరాజనం సమర్పయామి

ఓం ప్రణవాద్యావాహిత  దేవతాభ్యోన్నమ:మంత్ర పుష్పం సమర్పయామి
ఓం ప్రణవాద్యావాహిత  దేవతాభ్యోన్నమ:ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి

**ధ్యానం**

ముక్తా విద్రుమ హేమ నీల ధవళచ్చాయైర్ముఖై స్త్రీక్షణైః
యుక్తామిందునిభద్ధరత్నముకుటాం తత్వార్థవర్ణాత్మికాం
గాయత్రీం వరదా భయాంకుశ కశా శ్శుభ్రం కపాలం గదాం
శంఖం చక్రమథారవింద యుగళం హస్తైర్వహంతీం భజే ॥
ధ్యేయ: సదా సవితృమండల మధ్యవర్తీ
నారాయణ సరసిజాసన సన్నివిష్ట:
కేయూరవాన్ మకరకుండలవాన్ కిరీటీ
హారీ హిరణ్మయవపు: ధృత శంఖ చక్ర: ।
ఉదుత్త్యం జాతవేదసం దేవం వహంతి కేతవ:
దృశే విస్వాయ సూర్యం ॥

యజ్ఞోపవీతం సూర్యాయ దర్శ యిత్వా (నూతన
యజ్ఞోపవీతాలను సూర్య భగవాణుడికి చూపించాలి)
ప్రజాపతేర్యత్సహజం పవిత్రం
కార్పాస సూత్రోత్భవ బ్రహ్మసూత్రం ।
బ్రహ్మత్వ సిద్ధ్యైచ యశ: ప్రకాశం
వ్రతస్య సిద్ధిం కురు బ్రహ్మసూత్రం ।
యజ్ఞోపవీతమసి యజ్ఞస్సత్వా యజ్ఞోపవీతేనోప వహ్యామి ।

## యజ్ఞోపవీత ధారణమ్

ఆచమ్య (మొదట చెప్పిన విధంగా ఆచమనం చేయండి)
పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ మమ
శ్రౌత నిత్య నైమిత్తిక కర్మానుష్ఠాన యొగ్యతా సిధ్యర్థం
నూతన యజ్ఞోపవీత ధారణం కరిష్యే
అస్య శ్రీ యజ్ఞోపవీతం ఇతి మంత్రస్య, పరబ్రహ్మఋషి:
పరమాత్మా దేవతా, త్రిష్టుప్ చ్ఛంద: యజ్ఞోపవీత ధారణే
వినియోగ:

(క్రింది మంత్రన్ని పఠిస్తూ ఒక్కొక్క యజ్ఞోపవీతన్ని ధరించాలి. యజ్ఞోపవీతన్ని రెందు చేతులతో ఎత్తి పట్టుకొని మంత్రన్ని పఠించాలి. బ్రహ్మ ముడి కుడి చేతిలో ఉండేటట్టుగా చూసుకోవాలి. మంత్రం పఠించేటప్పుడు యజ్ఞోపవీతం శరీరాన్నంటకుండా యెత్తి పట్టుకోని మంత్ర పఠనానంతరము ధరించాలి)

## యజ్ఞోపవీత ధారణ మంత్రం

ప్రథమ యజ్ఞోపవీత ధారణం

యజ్ఞోపవీతేత్యస్య మంత్రస్య పరమేష్ఠి పరబ్రహ్మర్షి: పరమాత్మా దేవతా దేవీ గాయత్రీ ఛంధ: యజ్ఞోవవీత ధారణే వినియోగ:

1. యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్
ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజ:

ద్వితీయ యజ్ఞోపవీత ధారణం (గృహస్థులకు మాత్రమే)

ఆచమ్య (మొదట చెప్పిన విధంగా ఆచమనం చేయండి)
పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్ఠాయాం శుభ తిథౌ మమ ఉద్వాహానంతర (గార్హస్థ్య) కర్మానుష్ఠాన యోగ్యతా సిద్ధ్యర్థం ద్వితీయ యజ్ఞోపవీత ధారణం కరిష్యే

2. యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్
ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజ:

తృతీయ యజ్ఞోపవీత ధారణం (గృహస్థులకు మాత్రమే)
ఆచమ్య (మొదట చెప్పిన విధంగా ఆచమనం చేయండి)
పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్ఠాయాం శుభ తిథౌ మమ ఉత్తరీయార్థం  తృతీయ  యజ్ఞోపవీత ధారణం కరిష్యే

3. యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్
ఆయుష్యమగ్ర్యం ప్రతిముంచ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజ:

పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్ఠాయాం శుభ తిథౌ నూతన యజ్ఞోపవీతే మంత్ర సిద్ధ్యర్థం యథా శక్తి గాయత్రీ మంత్ర జపం కరిష్యే

ముక్తా విద్రుమ హేమ నీల ధవళచ్ఛాయైర్ముఖై స్త్రీక్షణైః
యుక్తామిందునిభద్ధరత్నముకుటాం తత్వార్థవర్ణాత్మికాం
గాయత్రీం వరదా భయాంకుశ కశా శ్శుభ్రం కపాలం గదాం
శంఖంచక్రమథారవింద యుగళం హస్తైర్వహంతీం భజే ॥

(కనీసం 10 సార్లు గాయత్రీ మంత్ర జపం చేయండి)

ఓం భూర్భువస్సువ: తత్స వితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్ ॥

యజ్ఞోపవీత విసర్జనం ("జీర్ణ యజ్ఞోపవీతాని శిరోమార్గేణ సంత్యజేత్" యజ్ఞోవవీతాన్ని ఎత్తి తలమీదనుండి విసర్జించాలి. విసర్జించిన జంధ్యాన్ని ఎవరు తొక్కని ప్రదేశంలో వదిలివేయాలి)

ఆచమ్య (ఆచమనం చేయండి)

పూర్వోక్త ఏవంగుణ విశేషణ విశిష్ఠాయాం శుభ తిథౌ జీర్ణ యజ్ఞోపవీత విసర్జనం కరిష్యే

ఉపవీతమ్ ఛిన్నతంతుం జీర్ణం కశ్మల దూషితం
విసృజామి యశో బ్రహ్మవర్చో ధీర్ఘాయురస్తుమే||
ఏతావద్దిన పర్యంతం బ్రహ్మత్వం ధారితం మయా
జీర్ణత్వాత్ త్వత్ పరిత్యాగో గచ్ఛ సూత్ర యథా సుఖం
యజ్ఞోపవీతం యది జీర్ణవంతం
వేదాంత నిత్యం పర బ్రహ్మ సత్యం
ఆయుష్య మగ్ర్యయం ప్రతిముంచ శుభ్రహం
యజ్ఞోపవీతం విసృజస్తు తేజ: ఇతి జీర్ణ యజ్ఞోపవీతం విసృజేత్

**ఆచమ్య** (యజ్ఞోపవిత విసర్జనానంతరం రెండు సార్లు మొదట చెప్పిన విధంగా ఆచమనం చేయండి)

## ప్రవర

చతుస్సాగర పర్యంతం గో బ్రాహ్మణేభ్యః శుభం భవతు

..................ప్రవరాన్విత .... ...... గోత్రోద్భవస్య .......

శర్మ.......... అహంభో అభివాదయే ॥

## సమర్పణ

యస్య స్మృత్యాచ నామోక్త్యా తపస్సంధ్యా క్రియాదిషు

న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తమచ్యుతమ్

మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం రమాపతే

యత్కృతంతు మయా దేవ పరిపూర్ణం తదస్తుమే

అనేన యజ్ఞోపవీత ధారణేన శ్రీ పరమేశ్వర ప్రీయంతాం

వరదో భవతు

కాయేన వాచా మనసేంద్రియైర్వా బుద్ధ్యాఽఽత్మనా వా

ప్రకృతే స్స్వభావాత్ కరోమి యద్యత్సకలం పరస్మై

శ్రీమన్నారాయణాయేతి సమర్పయామి

సర్వం శ్రీ కృష్ణార్పణమస్తు

**సంకల్పం చెప్పుకోవడానికి సూచనలు**

సంకల్పంలో చెప్పవలసిన సంవత్సర నామము, అయన నామము, పక్షం, ఋతువు, తిధి, వార నక్షత్రము మొదలైనవి పంచాంగము నుండి లేక ఏదేని తెలుగు క్యాలెండరు నుండి గ్రహింపవచ్చును.

తెలుగు సంవత్సరాలు

1. ప్రభవ 2. విభవ 3.శుక్ల,4. ప్రమోదూత 5. ప్రజోత్పత్తి 6.అంగీరస 7.శ్రీముఖ 8. భావ 9. యువా 10.ధాతా 11.ఈశ్వర 12. బహుధాన్య 13.ప్రమాదీ 14.విక్రమ 15.వృష 16. చిత్రభాను 17. స్వభాను 18. తారణ 19. పార్థివ 20. వ్యయ 21. సర్వజిత్

22. సర్వధారీ 23. విరోధీ 24. వికృతి 25.ఖర 26.నందన 27. విజయ 28. జయ 29. మన్మధ 30.దుర్ముఖి 31. హేవళంబి 32.విళంబి 33.వికారీ 34.శార్వరీ 35.ప్లవ 36.శుభకృత్ 37.శోభకృతు 38.క్రోధీ 39.విశ్వావసు 40.పరాభవ 41.ప్లవంగ 42.కీలక 43.సౌమ్య 44. సాధారణ 45. విరోధికృతు 46. పరీధావి 47. ప్రమాదీచ 48. ఆనంద 49. రాక్షస 50. నళ 51. పింగళ 52. కాళయుక్తి 53. సిద్ధాద్రి 54. రౌద్రి 55. దుర్ముఖి 56. దుందుభి 57. రుధిరోద్గారి 58. రక్తాక్షి 59. క్రోధన 60. అక్షయ

**ఆయనములు**

1. మకర సంక్రమణం నుండి ఆరు నెలలు

"ఉత్తరాయణం" (జనవరి 14 నుండి జులై 16 వరకు సుమారుగా)

2. కర్కాటక సంక్రమణ నుండి ఆరు నెలలు "దక్షిణాయనం" (జులై 17 నుండి జనవరి 13 వరకు సుమారుగా)

మాసములు - ఋతువులు

చైత్ర వైశాఖములు వసంత ఋతువు

జ్యేష్ఠ ఆషాడము లు గ్రీష్మ ఋతువు

శ్రావణ భాద్రపదములు వర్ష ఋతువు

ఆశ్వయుజము కార్తీకములు శరదృతువు

మార్గశీర్ష పుష్యములు హేమంత ఋతువు

మాఘ పాల్గుణ ములు శిశిర ఋతువు

**పక్షములు**

శుక్ల పక్షం అమావాస్య మొదలు పూర్ణిమ వరకు

కృష్ణ పక్షం పూర్ణిమ మొదలు అమావాస్య వరకు

వారములు వాటి సంస్కృత నామాలు

ఆదివారం - భాను వాసర

సోమవారం - ఇందు వాసర

మంగళవారం - భౌమ వాసర

బుధవారం - సౌమ్య వాసర

గురువారం - గురు వాసరః

శుక్రవారం - బృగు వాసరః

శనివారం - మంద వాసరః లేక స్థిరవాసం

**తిథులు వాటి సంస్కృత నామాలు**

1. పాడ్యమి - ప్రతిపది/ప్రతిపత్తి 2. విదియ - ద్వితీయాయాం

3. తదియ - తృతియాయాం 4. చవితి - చతుర్థ్యాం 5. పంచమి - పంచమ్యాం 6. షష్ఠి - షష్ఠ్యామ్  7. సప్తమి - సప్తమ్యాం 8. అష్టమి - అష్టమ్యాం 9. నవమి - నవమ్యాం 10. దశమి - దశమ్యాం11. ఏకాదశి - ఎకాదశ్యాం  12. ద్వాదశి - ద్వాదశ్యాం 13. త్రయోదశి - త్రయోదశ్యాం 14. చతుర్దశి - చతుర్దశ్యాం15. పౌర్ణమి - పౌర్ణమ్యాం/ అమావాస్య - అమావస్యాయాయాం (బహుళ పక్షం చివరి రోజు అమావాస్య)

**ద్వీపములు**

1.జంబూ ద్వీపము భారత దేశం, 2.ప్లక్ష ద్వీపము,3.కుశ ద్వీపము, 4.క్రౌంచ ద్వీపము అమెరికా, 5. సాకా ద్వీపము, 6.శాల్మలి ద్వీపము సౌత్ ఆఫ్రికా 7. పుష్కర ద్వీపము

**వర్షములు**

1. భారత వర్షే, 2. కింపురుష వర్షే,  3. హరి వర్షే, 4. ఇలావృత వర్షే, 5. రమ్యక వర్షే, 6. హైరణ్యాక వర్షే, 7. కురు

**నక్షత్రములు**

అశ్వని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర, ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పుబ్బ (పూర్వ ఫల్గుని) , ఉత్తర (పల్గుని), హస్త, చిత్త,స్వాతి, విశాఖ, అనురాధ, జేష్ఠ,మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ, శ్రవణం, ధనిష్ఠ ,శతభిషం, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర, రేవతి.